# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 11, ఏప్రిల్ 2023 8 పేజీలు


## ప్రజాఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి 6లో...

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 33

సహర్

ఉ॥ 04 : 37



## గొంతు తడపని మిషన్ భగీరథ

2లో



- వేసవి ప్రారంభానికి ముందే తాగునీటి ఇబ్బందులు
- అస్తవస్థంగా పైపులైన్లు, తాగునీరు అందించడంలో అధికారులు విఫలం
- పట్టించుకోని పాలకులు, పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్టర్లకు కాసులు, అధికారులకు కమీషన్లకు కురిపిస్తున్న పథకం

## ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

2లో...



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్లో ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. . బెల్లంపల్లి మండలం సోమగూడెం గ్రామానికి చెందిన దొడ్డ శిరీష తాను బి.కాం. చదువుకొని కంప్యూటర్లో పిజిడిసిఎ., ట్యాలీ పూర్తి చేశానని, తనకు కంప్యూటర్ వర్క్ సంబంధించి ఉద్యోగం కల్పించి ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమ స్యలు పరిష్క రించేందుకు సంబంధిత శాఖల సమన్వయతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

## గర్భవతులకు..... నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

2లో



- మాతృ మరణాలను అరికట్టండి
- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** జిల్లాలో గర్భవతులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించి మాతృమరణాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు.సోమవారం రోజు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో మాతృ మరణాలపై, ఇతర ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

## 'ఇఫ్తార్' విందులు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి

2లో



మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి
కాగజ్‌నగర్‌లో ఎంఐఎం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :** ఇఫ్తార్ విందులో మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తు న్నాయని గంగా జమున తెహజీబ్‌కు ప్రతిరూపంగా మారుతు న్నాయని ఎంఐఎం కరీంనగర్ అధ్య క్షుడు, తెలంగాణ హజ్ కమిటి సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు.

## 2వ విడత గొర్రెల పంపిణీకి చర్యలు

2లో



... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :** గొర్రెల పెంపకం దారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమా నికి సంబంధితశాఖల సమన్వ యంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంబలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ సురేష్‌కుమార్‌తో కలిసి పశు వైద్యాధి కారులతో 2వ విడత గొర్రెల పంపిణి కార్యక్ర మంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో క్షుణ్ణంగా పరిశీలించి పరిస్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్లో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. భీమారం మండల కేంద్రానికి చెందిన భూక్య లక్ష్మీ తనకు భీమారం గ్రామ శివారులో గల పట్టా భూమిని అందించి పట్టాపాసు పుస్తకాలు మంజూరు చేశారని, సంబంధిత భూమిని చూపించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం ఆర్‌కె.6 కొత్త రోడ్డు, సుభాష్ నగర్ నివాసులు తమ కాలనీలో జాతీయ జెండాకు కేటాయించిన స్థలాన్ని ఒక వ్యక్తి కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపట్టారని, ఈ విషయమై విచారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఎంజాల కుమార్ తనకు గల భూమికి సంబంధించి



ప్రభుత్వ ఉత్తర్వులు 59 ప్రకారం రుసుము చెల్లించడం జరిగిందని, ఈ క్రమంలో సంబంధిత జి.ఓ.నం.59 చెక్ లిస్ట్ అందించి పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నేపల్లి మండల కేంద్రానికి చెందిన మరమల అర్జయ్య తాను గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పోతరాజుల భాగ్య, పొన్నాల రాజు తమకు ఖమ్మం పల్లి గ్రామ శివారులో 2012లో భూమిని అసైన్మెంట్ చేసి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేశారని, ధరణిలో తన వివరాలు నమోదు కాలేదని, ధరణిలో తన వివరాలు నమోదు చేసి నూతన పట్టా పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం సార్వేపేట గ్రామినికి చెందిన దుర్గం రాజయ్య తాను కోటపల్లి శివారులో 45 సంవ్సరాలుగా భూమిని సాగు చేసుకుంటున్నానని, పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలనికోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలోని 2ఇంక్లైన్ బస్తీకి చెందిన పొన్నాల రాయలింగు దళితుడిని అయిన తనకు దళిత బంధు పథకం వర్తింపజేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులను ఆయా సంబంఇత శాఖ అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గొంతు తడపని మిషన్ భగీరథ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరందించి, ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేసేందుకు ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనుకున్న లక్ష్యాన్ని చేరడంలో విఫలమై పోయింది. దీంతో మిషన్ భగీరథ పథకం జిల్లా ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడంలేదు. కోట్ల రూపాయల ఖర్చు చేసి చేపట్టిన ఈ పథకం విఫలమైందని చెప్పుకోవచ్చు.దీంతో కోట్లు ఖర్చు చేసి దేశంలోనే గొప్ప త్రాగునీటి పథకం అని జబ్బలు చర్చుకోవడం తప్పా ప్రజలకు ఒరిగేదిమీ లేదనే విమర్శలు వస్తున్నాయి.

**--గుత్తేదారుల నిర్లక్ష్యం, ఎమ్మెల్యేకు చెప్పినా దక్కని ఫలితం...**

మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీలో చాలా వార్డులలో నీటి సరఫరా సరిగా లేదు. చాలా చోట్ల పైపులు పగిలి మురికి నీళ్లు కలుస్తున్నాయి, రామ్‌నగర్ ఏరియాలో పైపులైను పగిలిపోయిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇంద్రవెల్లి మండలంలోని మారుమూల ప్రాంతాల్లో అయితే చాలా దారుణమైన పరిస్థితి నెలకొన్నది. చాలా వరకు మిషన్ భగీరథ పనులు ఆగిపోయి అసంపూర్తిగా ఉన్నాయి. భగీరథ నీరు కొన్ని గ్రామాలలో నీటి ట్యాంకు వరకే పరిమితమయ్యాయి. సంబంధిత గుత్తేదారు తనకు అనుకూల పద్దతిలో పైపులైన్లు వేయడంతో పైపులు తేలి, లీకేజీ అయి చెడిపోయి దుస్థితి నెలకొన్నది. మండలంలోని దొంగర్ గావ్ గ్రామంలో గత సంవత్సరం నుంచి స్థానిక ఎమ్మెల్యే రేఖా నాయక్ రెండు సార్లు పర్యటించిన తరుణంలో మిషన్ భగీరథ నీరు అందించాలని ఆ గ్రామస్థుల ఫిర్యాదు చేసినా ఫలితం దక్కలేదని గ్రామస్థులు తెలిపారు. నేరడికొండ మండలంలో చిన్న ఇస్పూర్, పెద్ద ఇస్పుర్, సక్రునాయక్ తండా, పిచరా, కొరటికల్ గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదు. వారం రోజులకు ఒక్కసారి మాత్రమే నీళ్ల వస్తాయని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

**---రోడ్లను తవ్వేస్తున్నారు, పూడ్చినట్లు బిల్లులు రాసుకుంటున్నారు...**

మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో పైపులైనన్ విస్తరణ పనులు ఇంకా పూర్తి కాలేదు. మందమర్రి మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాలుగా పనులు కొనసాగుతానే ఉన్నాయి. 24వ వార్డులో వారినికి ఒకసారి మాత్రమే నీటిని అందించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **---అలుకు పూతకు పనికోస్తున్నాయి...**

జన్నారం, దండేపల్లి మండలాలలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి వినియోగంపై క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన సమాధానం వింటే మిషన్ భగీరథ పథకం పై అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. శుద్ధజలాలని సరఫరా చేస్తున్న త్రాగునీరు మురికిగా ఉండటంతో ఇంటి పరిసరాల్లో శుభ్రం చేసుకోవడానికి, అలుకు పూతలకు వాడుతున్నారు. మరికొందరు కొత్తిమీర, ఉల్లి నారు మడులకు వినియోగిస్తున్నారు. మిసన్ భగీరథ నీరు తాగుతారని మంచి నీరని చాలా ఒరగామల్లో ప్రజలకు ఇంకా తెలియదు. ఇది అధికారులు నిర్లక్ష్యమై అవుతుందనడంలో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు.

**------జిల్లా స్థాయి అధికారులు స్పందించాలి......**

మిషన్ భగీరథ పథకం ప్రారంభం అయ్యి నాలుగు సంవత్సరాలు పూర్తయిన జిల్లాలో 40 శాతం సైతం పనులు పూర్తికాలేదు. పనులు పూర్తి చేసిన గ్రామల్లో శుద్ధ జలాన్ని అందంచే పరిస్థితి లేదు. జిల్లా కలెక్టర్‌లు స్పందించి ఆయా జిల్లాలో ఉన్న త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని, ఈ పథకంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**...తాళ్ళ రామయ్య, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జూరూ మండల్**



బెజ్జూర్ మండలంలో చాలా గ్రామాలకు నీటి సౌకర్యం సరిగాలేదు చాలా వార్డుల్లో ఒకరోజు వస్తే నాలుగు రోజులు బంద్. మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు గ్రహించి రాబోయే కాలంలో నీటి సమస్యను పరిష్కరించాలని నీటి సమస్యను పరిష్క రించాలని కోరుతున్నారు.

**నేరడి కొండ స్థానికుడు**



మండలంలో చిన్న ఇస్పూర్, పెద్ద ఇస్పూర్ సక్రణయక్ తండా, పిచరా, కొరటికల్ ఈ గ్రామలలో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదు వారం ఒక్కసారి వస్తాయి అంతే బోర్ నీరే శరణ్యం...

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

. **మొదటి పేజి తరువాయి** మంచిర్యాల పట్టణంలోని శ్రీశ్రీనగర్ ప్రాంతానికి చెందిన జాడి శ్రీలత తన మామ పేరిట గర్మిళ్ళ శివారులో భూమి ఉందని, ఆయన మరణానంతరం తన భర్త అయిన రాజు కూడా మరణించారని, తన వాటాకు రావలసిన భూమిన తన పేరిట విరాసత్ చేయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం ఊత్కూరు గ్రామానికి చెందిన అంతర్పుల రాంబాయి తన దరఖాస్తులు నాతల్లిదండ్రులు సంపాదించిన భూమిని కొనుగోలు చేసి నా ఇంటికి దారి లేకుండా అడ్డుగా గోడకట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తులపై తగిన చర్యలు తీసుకుంటూ మాకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహం విద్యార్థినులు ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహం ఏర్పాటు కోసం నిర్మించి భవనాన్ని మాకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన ప్రజలు ఈ నెల 17వ తేదీన రెండు పడక గదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్వహించిన కేటాయింపులో మోసం జరిగిందని, ఈ విషయమై విచారించి అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ తన దరఖాస్తులో జైపూర్ మండలంలో ఉన్న గ్రామాలలో కొందరు తక్కువ రేటుకు వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి ఫామ్ ల్యాండ్ పేరుతో శ్రీగంధం చెట్లను పెడుతూ ఏజెంట్ల ద్వారా చైన్ లింక్ వినియోగించి తప్పుడు ఒప్పందాలతో ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, లే ఆవుట్ లేకుండా ప్రభుత్వ ఆదాయినికి గండి కొడుతున్నారని, హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిని గొల్ల సత్యనారాయణ దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేటాయించిన 23(3 వాలర్) స్కూటీలలో 16 పంపిణీ చేయడం జరిగిందని మిగిలిన వాటిని అర్హులైన వారికి మంజూరు చేయాలని కోరుతూ దరఖస్తు అందజేశారు. ఈ రికార్డును రద్దు చేసి తన భూమిని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. అందిన ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2న విడత గొర్రెల పంపిణికి చర్యలు

ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాఉడతూ 2వ విడత గొర్రెల పంపిణి కార్యాక్రమానికి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, లబ్దిదారుల వాటా దనము చెల్లించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లబ్దిదారులు కుల ధృవీకరణ పత్రాల కోసం మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవలాని తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న గొర్రెల పంపిణి కార్యక్రమానికి అర్హులైన లబ్దిదారులు తమ వాటా దనము చెల్లించి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్థకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్, వివిధ మండలాల పశు వైద్యాధికారులు, సంబంధిత శాఖ అధికారులు,పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** సోమవారం ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు కాగజ్‌నగరన ఎంఐఎం పట్టణశాఖ ఆధ్వర్యంలో ముస్లీం మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు గులాం అహ్మద్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా, జిల్లా వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు విశిష్ణ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని, హిందూ ముస్లీం ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గంగ జమున తెహజిబ్‌కు కాగజ్‌నగర్ నిదర్శనం అన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, సీఎం కేసిఆర్‌ల సారథ్యంలో నేడు మత కల్లోలాలకు దూరంగా ఈ రాష్ట్రం ఉందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా నేరాలు జరగకుండా నిరోధించడానికి అహర్నిశలు పనిచేస్తుందన్నారు. ఎటువంటి కల్లోలాలు, కలమాలు, ఘర్షణలు లేని నగరం కాగజ్‌నగర్ అని, ఈదేశ కీర్తి పతకలో కాగజ్‌నగర్ సుస్థిరమైనటువంటి స్థానాన్ని సంపాధించిందన్నారు. అభివృద్ధిలో అగ్రగామిగా, సర్వ మతాలకు అన్ని విధాల ప్రాధాన్యం దక్కేలా కృషిచేస్తున్నటువంటి ప్రభుత్వం కేసిఆర్‌దేని కొనియాడారు. అనంతరం ఇఫ్తార్ విందుకు హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్‌కు, జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుకు పూలమాలలు, శాలువాతో ఇస్లామియ సంప్రదాయ బద్ధంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్ఐ కళ్యాణ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ సుబాన్, బీఎస్పి నియోజకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సేన్, మైలాన మహమ్మద్ హసీబ్ రజా, ఎంఎంఐ కాగజ్ణగర్ అధ్యక్షుడు ముబిన్, ప్రధాన కార్యదర్శి జావిద్ మల్లాస్, పెద్ద పల్లి జిల్లా కార్యదర్శి ఇమ్రాన్, సహాయ కార్యదర్శి ఆబిద్ ఖాద్రి, ఎండి అఫ్జల్, నయిమ్, క్రీయాశీలక సభ్యులు అహ్మద్ పాషా, అమర్ నయీమ్, అసగర్, తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

. **మొదటి పేజి తరువాయి :** అనంతరం కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మాతృమరణాలను అరికట్టాలని, గర్భవతిగా ఉన్నప్పటి నుంచే క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి అధిక ప్రమాదంగల కేసులను గుర్తించి అవసరమైన సేవలను అందించాలని కలెక్టర్ సంబంధితశాఖల అధికారులకు కోరారు. ముఖ్యంగా రక్తహీనత వల్ల గర్భవతులలో అనేక సమస్యలు వచ్చి మరణాలకు దారితీస్తున్నాయని, ప్రతీ గర్భవతిని రక్తహీనత లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్, జిల్లా డిప్యూటీ వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ఇద్రిస్ గౌరీ, రాజేంధర్, కార్యక్రమం నిర్వహణ అధికారులు డాక్టర్ రవీంధర్‌రెడ్డి, డాక్టర్ నైనారెడ్డి, డాక్టర్ నిఖిల, పిహెచ్‌సి వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు ప్రేరేపించిన రియల్ వ్యాపారులపై కేసు నమోదుచేయాలి

- అందుకు సహకరించిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలి
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నేత బొజ్జనారాయణ



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో అక్రమంగా లేఅవుట్ చేసి ప్లాట్లు అమ్ముకోవడమే కాకుండా వ్యవసాయానికి సంబంధించిన మరో 20 గుంటల భూమిని ఆక్రమించిన రియల్‌వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నేత బొజ్జనారాయణ ముదిరాజ్, జిల్లా నేతలు సలెంధర్ శివయ్య ముదిరాజ్, పిట్టల భూమన్న ముదిరాజ్, పాండురంగలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం రోజు మస్కాపూర్‌లో కొందరు రియల్ వ్యాపారుల ప్రోద్భలంతో స్థానిక ఎస్సైతో కలిసి మస్కాపూర్‌కు చెందిన పెద్దోళ్ల నర్సయ్యతో పాటు ఆయన కుమారుడు నరేంధర్, ఇతర కుటుంబ సభ్యులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించుకుని రియల్ వ్యాపారులకు అండగా నిలబడడాన్ని ముదిరాజ్ మహాసభ నేతలు తీవ్రంగా ఖండించారు. అసలు విషయాన్ని పరిశీలించకుండా స్థానిక ఎస్సై భూమి యజమానిని స్టేషన్‌కు పిలిపించి రియల్ వ్యాపారులతో భూమిని చదునుచేయించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. వివాదస్పదమైన భూముల విషయంలో కానీ, సివిల్ విషయాల్లో కానీ పోలీసులు జోక్యం చేసుకోరాదన్న నిబంధనలు పక్కనపెట్టి స్థానిక ఎస్సై శంకర్ రియల్ వ్యాపారులైన జమాల్, కె.నాగరాజు, రవీంధర్, నర్సయ్య, తదితరులతో కలిసి భూయజమానిని గత 20 రోజులుగా వేధింపులకు గురిచేస్తూ 8వ తేదిన పోలీస్‌స్టేషన్‌కు పిలిపించుకుని 341 సర్వేనంబర్ 341/అ సర్వే నెంబర్‌లో ట్రాక్టర్‌తో దగ్గరుండి భూమిని చదును చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్సై సమక్షంలో తమ భూమిలో కొయ్యలు పాతించడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. భూమి యజమాని పెద్దోళ్ల నర్సయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించి చావుబతుకుల మద్య నిర్మల్ ఏరియా ఆసుపత్రిలో ఉన్నారని, దీనిపై జిల్లా పోలీసు అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. రియల్ వ్యాపారులను వారించాల్సిన పోలీసులు వారికి అండగా నిలిచి ఇలాంటి నిజానిజాలను పరిశీలించకుండా వ్యవహరించిన తీరుపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నామన్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి పోలీసు అధికారులతో, రెవెన్యూ అధికారులతో, డీఎస్పీ జీవన్‌రెడ్డికి ఫోన్‌లో మాట్లాడి ఆదేశించగా సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. భూమికి సంబంధించి పూర్తి వివరాలు పరిశీలించకుండా లే అవుట్ దగ్గరికి వెళ్లి ఎందుకు చేయించావంటూ హెచ్చరించారు. పెద్దోళ్ల నర్సయ్యను ముదిరాజ్ మహాసభ నేతలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్‌తో మాట్లాడారు. ఏదైన హని జరిగితే అందుకు రియల్ వ్యాపారులతో పాటు ఎస్సై బాధ్యత వహించాలని స్పష్టంచేశారు.

## దుర్గంధ భరితంగా కాలనీలు

- ఆగ్రహం వ్యక్తంచేస్తున్న పలు కాలనీలవాసులు

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*





నిర్మల్ జిల్లా కేంద్రంలోని సిద్దాపూర్ గ్రామంవెళ్లే రోడ్డు మార్గంలో ఆదర్శనగర్ మహమ్మద్ మజీద్ దగ్గర రోడ్డుపైనుంచి మురికి నీరు ప్రతీరోజు ప్రవహిస్తుంది. ఈ మురుగునీటి కారణంగా పవిత్ర రంజాన్‌మాసంలో మజీద్‌కు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. రోడ్డుపై మురికి నీరు పారడంతో దుర్గంధం వెదజల్లుతూ కాలనీవాసులు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారన్నారు. పరిసర ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రధాన కారణం అని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇబ్బంది పడుతున్న శాంతినగర్, ఇందిరమ్మ కాలనీ, జయశంకర్ కాలనీలలో ఒకచిన్నవర్షం పడితే చాలు కాలనీలో పరిస్థితి అస్తవ్యస్థంగా తయారవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమ కాలనీలో ఓ విద్యుత్ స్థంభం ప్రమాదభరితంగా మారిందని, ఎప్పుడు పడుతుందోనని భయాందోళనలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని కాలనీవాసులు సంబంధిత శాఖల అధికారులకు కోరుతున్నారు.

## బల్దియాలో బాగుపడని దారులు

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లాలోని మూడు పురపాలిక సంఘాల్లో ప్రధాన రహదారులపై ఉన్న దృష్టి, కాలనీ రహదారులపై లేకపోవడంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్మల్, ఖానాపూర్, భైంసా ప్రధాన రహదారుల వెంట సుందరీకరణ పనులు చేసి ఆకట్టుకున్నప్పటికీ వార్డులలో సమస్యలు వెంటాడుతున్నాయని ఆరోపిస్తున్నారు. సరైన రోడ్లు, మురుగు కాలువలు లేక చిన్న వర్షానికి కాలనీలు అస్తవ్యస్తంగా మారుతున్నాయని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## వివోఏల సమస్యలు పరిష్కరించాలని ఎంఆర్‌వో, ఎంపిడివోకు వినతి

*లోకేశ్వరం, ప్రభాతవార్త :*



లోకేశ్వరం మండల వివోఏల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ నుంచి వారు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్, ఎంపిడివోలకు వినతిపత్రాలు అందజేశారు. గత 15 రోజులుగా విధులు నిర్వహించకుండా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. ఎన్నో ఏళ్లుగా మహిళా సంఘాలకు సేవలు అందిస్తున్న మాకు సరైన గుర్తింపు లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా చాలీచాలని జీతాలతో జీవితాన్ని నెట్టుకొస్తున్నామని, ఇకనైనా ప్రభుత్వం మా సేవలను గుర్తించి మా న్యాయమైన డిమాండ్లనఉ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం అధ్యక్షులు రమణారెడ్డి, గంగన్న, రాజ్‌కుమార్, శ్రీనివాస్, సుమలత, సంధ్య, నాగమణి, శైలజ, రాములు, మల్లేష్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

*ముధోల్, ప్రభాతవార్త :*

భారత రాష్ట్ర సమితి అధిష్టానం ఆదేశాల మేరకు ముధోల్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పార్టీలకతీతంగా ప్రతీ గడప గడపకు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ అఫ్రోజ్‌ఖాన్, జడ్పిటిసి సురేంధర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రామ్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ వెంకటేష్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## 14న అంబేద్కర్ మెమోరియల్ మెగా మెడికల్ క్యాంపు

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14న శుక్రవారం రోజున కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు అంబేద్కర్ విగ్రహం ప్రజా ఫౌండేషన్ ప్రజా లైఫ్‌కేఆర్ ఆసుపత్రి సహకారంతో అంబేద్కర్ మెమోరియల్ ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ప్రజా బంధు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని ఈ శిబిరంలో జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జన్, స్త్రీ వైద్య నిపుణులు, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు, చెవి,ముక్కు, గొంతుకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉండి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచింతంగా మందులు అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని చింతగూడ, కోయవాగు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 9177989953(జాడి దీపక్) సెల్ నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## కొనసాగుతున్న పది పరీక్షలు

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

పదో తరగతి వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్నాయని డీఈఓ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన సైన్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 39 పరీక్షల కేంద్రాల్లో 6958 మంది విద్యార్థులకు గాను 6883 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 75 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. మొత్తంగా హాజరు శాతం 98.92గా ఉన్నట్లు తెలిపారు. దహెగాం మండలంలోని రెండు పరీక్షల కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట్, బెజ్జూర్‌లోని ఐదు పరీక్ష కేంద్రాల్లో డీఈఓ అశోక్‌తో పాటు మరో పది పరీక్ష కేంద్రాల్లో ఫ్లయింగ్‌స్క్వాడ్స్ సందర్శించారు.

## విశ్రాంతి ఉద్యోగులకు ఒకటో తారీకున పెన్షన్ చెల్లించాలి

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*



విశ్రాంతి ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరింఆచలని కోరుతూ ఆ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగు సంఘం రాష్ట్ర యూనిట్‌తో పాటు పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కర్లగౌడ్ మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తారికున పెన్షన్‌లు చెల్లించేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండన చేశారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న డీఅర్లను వెంటనే విడుదల చేయాలని, ఈహెచ్ఎస్ కార్డులో ఉన్న ప్రతీ ఒక్కరికి గుర్తింపు పొందిన ప్రతీ ఆసుపత్రిలో వైద్యం అందించాలని, కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని పలు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు సదానందం, రమేష్, జయదేవ్, శివప్రసాద్, ఏఎస్‌మూర్తి, మురళీధర్‌రావు, లింగయ్య, మధుసూదన్, పద్మ,కనకమ్మ, సుభాస్, రామస్వామి, తదితరులు ఉన్నారు.

# నా దృష్టి నియోజకవర్గం అభివృద్ధి పైనే

### ... ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు

**కెరమెరి, ప్రభాతవార్త :**



నా దృష్టి ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి పైనే ఉంటుందని ఆసిఫాబాద్ ఎమెమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్‌హాల్‌లో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉత్తమ నాయక్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ ఆత్మీక సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజల మనసు దోచుకునేలా ఆదర్శ పాలన సాగిస్తూ అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిపై జాతీయ పురస్కారాలు వస్తున్నాయన్నారు. సీఎం కేసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ నుండి ప్రజా ప్రతినిధులు నిధులతో ప్రతీ గ్రామం నుండిప్రజల సమస్యలను సభలో ప్రసంగించాలని కోరారు. అంతపూర్ పరందులి గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు తమకు రోడ్డు సౌకర్యం కల్పించాలని తమ ప్రాంతం నాన్ ఏజెన్సీ కావడంతో పట్టాలు లేక బ్యాంకు రుణాలు రైతుబంధు పొందలేకపోతున్నామని ప్రతనిధుల దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో సైతం గిరిజనేతరులకు పహాణీలు ఇప్పించాలని కోరారు. మాలీ కులస్థులు జిల్లా కేంద్రంలో మాలీ సంఘం కమిటిహాల్ మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సక్కు, సానుకూలంగా స్పందించి జిల్లా కేంద్రంలో భవన నిర్మామణ పనులు చేపట్టే విధంగా చూస్తారన్నారు. గిరిజనేతలకు పహాణిలు ఇప్పించి బ్యాంకు రుణాలు రైతుబంధు పథకం ఇచ్చేలా చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ కనక యాదవ్ ఎంపీపీ పెందూర్ మోతిరామ్, జడ్పిటిసి దృక్పతబాయి, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, సర్పంచ్ సంగం అధ్యక్షుడు కొమురం జ్ఞానేశ్వర్, ఫయాజ్, సెండె నారాయణ, మార్కెట్ కమిటి చైర్మన్ గజవేని మల్లేష్, ఎంపిటిసిలు సర్పంచ్‌లు, టీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు .

## మంచిర్యాల వార్త

## పశువుల మార్కెట్ (బైల్ బజార్) వేలం పాట

**సిర్పూర్(టి), ప్రభాతవార్త :**

సిర్పూర్(టి) మండలంలోని హుడికిలి గ్రామ పంచాయతీ పరిధిలో 2023-24 సంవత్సరమునకు గాను పశువల మార్కెట్ బయల్ బజార్ వేలం పాటను 13వ తేదీన మధ్యాహ్నం 2 గంలకు గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి దిలీప్ సర్కార్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు 50 వేలు డిపాజిట్ కట్టి పాల్గొనాలని డిపాజిట్ చేసిన వాళ్ల మాత్రమే అర్హత ఉంటుందని, వేలం పూర్తయిన అనంతరం వేలంపాట దక్కించుకున్న వారికి డిపాజిట్ డబ్బులతో కలిసి మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని వేలం పాటలో సరియైన ధర పలకని ఎడల వేలం నిలిపివేయుటకు పంచాయతీ కార్యదర్శికి పూర్తి అధికారి ఉంటుందని పేర్కొన్నారు.

## అన్నదానం గొప్ప కార్యక్రమం

**కౌటాల, ప్రభాతవార్త :**



అన్నదానం చేయడం గొప్ప విషయం అని కౌటాల సీఐ సాధిక్ పాషా అన్నారు. సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో గత కొన్ని వారాలుగా ప్రజలకు అన్నదానం చేస్తుండగా సీఐ సాదిక్‌పాషా, ఎస్ఐ ప్రవీణ్‌తో కలిసి అన్నదా కార్యక్రమంలో ప్రాల్గొని ప్రజలకు భోజనం వడ్డించారు. సత్యసాయి ట్రస్టు ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి జిల్లా అధ్యక్షుడు జనార్ధన్‌రావును అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మేలు చేసే సేవలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి బాబాట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం దరఖాస్తు విధి విధానాలను తెలియజేస్తాం

**ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

సొంత నివాస సంస్థల ఉండి ఇల్లు నిర్మించుకోవడానికి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అంఇస్తున్న గృహలక్ష్మి పథకం విధి విధానాలను తెలియజేస్తామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకనటలో తెలిపారు. గృహలక్ష్మి పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం నుండి అందవలసిన విధి విధానాలు, ఉత్తర్వులు వచ్చిన వెంటనే తెలియజేస్తామని,అప్పటి వరకు గృహలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకోరాదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## ఉరివేసుకుని ఒకరి మృతి

**కౌటాల, ప్రభాతవార్త :**



మండలంలోని నదిమాబాద్ గ్రామానికి చెందిన నస్పూరి పోశం (52) మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి లాయ సమీపంలో గల చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పోచం భార్యకు గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు, కుటుంబ ఆర్థిక సమస్యల కారణంగా మద్యానికి బానిసైనట్లు ఆయన తెలిపారు. తాగిన మైకంలోనే ఉరివేసుకొని మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి కొడుకు అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**యాదాద్రిభువనగిరి (ప్రతినిధి),ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్‌కుమార్ కుమార్తె చావా ఆకృతి పుట్టినరోజు సంధర్భంగా జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద శ్రీ ఆర్కే హాస్పిటల్ పక్కన చలివేంద్రం ఏర్పాటు చేశారు. బాటసారులు ఎండ తాకిడికి ఇబ్బంది పడకుండా వారి దప్పిక తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చావా ఫౌండేషన్ అధినేత చావా లింగారావు, సతీమణి చావా అనురాధ, డాక్టర్ చావా రాజ్‌కుమార్, డాక్టర్ చావా ఆశ్లేష, చావా పృధ్వీరాజ్, ఆకృతి మరియు చావా తారక్ నంద, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులు

**వేములపల్లి ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టిఎస్‌పిఎస్‌సి పేపర్, పదవ తరగతి పేపర్ లీకేజా వ్యవహారంపై ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ ఎంఎల్‌ఎ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం సందర్భంగా మిర్యాలగూట కార్యాలయం ముట్టడికి బయిలుదేరుతున్న క్రమంలో వేములపల్లి మండలానికి చెందిన ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులను వేములపల్లి ఎస్ఐ శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు బొంగర్ల వినోద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఎస్‌పిఎస్‌సి పేపర్, పదవ తరగతి పేపర్ లీకేజీ వ్యవహారం పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిపొడిచారు. కెసిఆర్ నియంత పాలనలో ప్రశ్నించే గొంతుకులను పోలీసుల సహాయంతో నొక్కివేస్తున్నారన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని ఆపేదేలేదన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పుట్టల జాన్, ఎన్‌యూఐ నాయకులు బొంగర్ల హరికృష్ణ, నూకపంగ దయాకర్, సంపతి మహేస్; యూత్ కాంగ్రెస్ నాయకులు పళ్ల అశోక్, పెద్దమామ్ చంటి, పగడాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలి

**మాడ్గులపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు ప్రారంభించాలని సోమవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధానా ్యన్ని పరిశీలించిన నాయ కులు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యవైఖరికి నిరసనగా రైతులతో కలిసి నార్కెట్‌పల్లి-అద్దంకి రజాతీయ 2 రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం అకాల వర్షాలు వస్తే ధాన్యం రాశులను తడవకుండా ఉంచుకోవడానికి పట్టాలను ఇవ్వలేకపోవడం పిఎసిఎస్ అధికారుల అలసత్వానికి నిదర్శనమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి ఆరోపించారు. తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు దేవిరెడ్డి మల్లారెడ్డి కొంచెం వెంకన్న, పుల్లెంల శ్రీకర్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, నగిరి కృష్ణయ్య, రవి, పండు లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి, చంద్రయ్య, పౌల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో బెంగాళీల పూజలు

**కౌటాల, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం చింతలమానేపల్లి మండలం రవీంద్రనగర్ గ్రామానికి చెందిన బెంగాలీ మహిళలు పూజలు నిర్వహించారు. చతుర్మాస చైత్ర మాసంలో వచ్చే సోమవారాన్ని ప్రత్యేక రోజుగా భావించి గత కొన్ని సంవత్సరాలుగా మహిళలు రవీంద్రనగర్ నుండి పాదయాత్రగా వచ్చి శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. దానికి ముందు శివాలయం ప్రధాన అర్చకులు అంబేద శంకరయ్య, సంతోష్‌లు శివారాధన, అభిషేకం, దీపారాధన, హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## ఆర్థికసాయం అందజేత

**ఆత్మకూర్(ఎం),ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



మండలంలోని పల్లెపహాడ్‌కు చెందిన బత్తిని విక్రమ్‌గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బిజెపి రాష్ట్రనాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ రూ. 5వేల ఆర్థిక సహాయం విక్రమ్ గౌడ్ కుటుంబసభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్తపల్లి గోవర్ధన్, గజరాజు కాశీనాథ్ బూడిద నర్సింహ, అలెశెట్టి వెంకటేశ్,సత్తయ్య, కాలె సురేష్, సుంకరి సందీప్ తదితరుల ఉన్నారు.

# సీసీ రోడ్లు ప్రారంభం

హాజీపూర్, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లను ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులు నుంచి రెండు కోట్ల 46 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను సోమవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ముల్కల్ల గ్రామాల్లో డిఎంఎఫ్ నిధులు 20లక్షల రూపాయలతో అంగన్‌వాడికి భూమి పూజ చేశారు. బుద్దిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ హయంలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం సిఎం కేసిఆర్ వివిధ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. భారీ వర్షాలకు వరదల్లో గూడెం లిఫ్ట్‌లో పరికరాలు చెడిపోతే బిజేపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోయిలేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులను ఇవ్వడం లేదన్నారు. బిజేపి కాంగ్రెస్ పార్టీలు పాలించే రాష్ట్రంలో 2016 రూపాయలు పింఛన్ ఉందా అని ప్రశ్నించారు. కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు వేయమని అడిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలతశ్రీనివాస్, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి రవి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పుస్కురి శ్రీనివాస్ రావు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్. ప్రధాన కార్యదర్శి మాధవరావు, జీవన్ రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సాగి వెంకటేశ్వర రావు, ఒడ్డె శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసిలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో లయన్స్ క్లబ్ ముందుండాలి

### టెన్త్ విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త

సమాజసేవలో లయన్స్ క్లబ్ ముందుండి మంచి సేవ కార్యక్రమాలు చేపట్టాలని దండేపల్లి ఎస్సై కుందారపు ప్రసాద్ కోరారు. దండేపల్లి మండల లయన్స్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో దండేపల్లి మండల కేంద్రంలో పదవతరగతి పరీక్ష కేంద్రం వద్ద వేసవికాలం దృశ్య సోమవారం వార్షిక పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థులకు స్థానిక ఎస్సై కుందారపు ప్రసాద్ చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పరీక్షానంతరం విద్యార్థులతో పాటు వారి తల్లి ప్రయాణికులు, స్థానికులకు కూడా లయన్స్ క్లబ్ వారి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అన్నం సత్యనారాయణ, కోశాధికారి మాదంధెట్టి మల్లిఖార్జున్, క్లబ్ సభ్యులు పాత శ్రీనివాస్, ఎనగందుల సత్యం, కొత్త శ్రావణ్, స్థానిక యువత గడిగొప్పుల వినోద్ కుమార్, జక్కుల దిలీప్, హాజీమ్, మధ్యాహ్నం భోజన నిర్వాహకురాలు శ్రీదేవిలు పాల్గొన్నారు.



## మందమర్రి వాసి ఎలిగేటి రమేష్‌కు సన్మానం

మందమర్రి టౌన్, ప్రభాతవార్త

బలగం సినిమాకి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే వహించిన మందమర్రి పట్టణానికి చెందిన ఎలిగేటి రమేష్‌కు మందమర్రి టాలెంట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మందమర్రి పట్టణానికి చెందిన ఎలిగేటి రమేష్ సినీ రంగంలో రాణిస్తు ఇటీవల బలగం సినిమాలో తెలంగాణ భాష, సంస్కృతి సంప్రదాయ కుటుంబ నేపథ్యంలో ఉండే కథను రాసి పెద్ద గుర్తింపు తెచ్చుకున్న ఎలిగేటి రమేష్‌కు టాలెంట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో డాన్స్ మాస్టర్ సునార్కర్ రాంబాబు, అకాడమీసలహాదారులు గుడికందుల రమేష్, కార్యదర్శి ఆఖరి శిరీష్ ఎలిగేటి రమేష్ గృహంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## వేగవంతంగా శివాలయ నిర్మాణం పనులు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో శివాలయ పున: నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని గ్రామ సర్పంచ్ లావణ్య తెలిపారు. దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రోత్సాహంతో శివాలయం మందిరాన్ని అన్ని హంగులతో నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నిర్మాణ పనులను ఎంపిటిసి పూంద్రు ఉమారెడ్డి, మాజీ ఎంపిటిసి మహేష్‌రెడ్డి, విడిసి సభ్యుల సమక్షంలో నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని అన్నారు.

# జాతీయ రహదారి వెడల్పు ప్లాన్ పక్షపాతం ఉంది

**-ఎన్‌హెచ్ 63 బాధితులు**

**-ఎన్‌హెచ్ 63 బాధితుల సంఘం ఏర్పాటు**

**-అధ్యక్ష, కార్యదర్శులుగా కందుల రమేష్, బొడ్డు మల్లేష్ ఎన్నిక**

హాజీపూర్, ప్రభాతవార్త

నూతనంగా నిర్మించే జాతీయ రహదారి 63ప్లాన్ పక్షపాతం వుందన్నారు. ఎన్‌హెచ్ 63 బాధితులు ఆదివారం మండలంలోని గుడిపేట్ హాజీపూర్ మండల ఎన్‌హెచ్ 63 బాధితులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మించే ప్లాన్‌లో లోపాలు వున్నాయని, గతంలో వచ్చిన ప్లాన్‌ని రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి ఎన్‌హెచ్ అధికారులు కోట్ల రూపాయల లంచాలు తీసుకొని



మార్చారని విమర్శించారు. రోడ్డుకు కేవలం ఒక వైపు మాత్రమే వెడల్పు చేయడంతో రోడ్డు పక్కన ఇండ్లు పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందన్నారు. రోడ్డుకు రెండు వైపులా భూసేకరణ చేయాలని కోరారు. గతంలో ఎల్లంపల్లిలో ఇండ్లు కోల్పోయి రోడ్డు పక్కన కట్టుకుంటే ఇప్పుడు రోడ్డు వెడల్పు పేరుతో ఇండ్లని కోల్పోతే మమ్మల్ని ఆదుకునేదెవరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి, భూసేకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి, భూపరిహారం ఎంతో తేల్చిన తరువాత భూసేకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న మార్కెట్ వాల్యూ ప్రకారమే పరిహారం చెల్లించాలని ఉపాధి కోల్పోతున్న గ్రామాల్లో కమిటీలు వేసి హాజీపూర్ మండల కమిటీ ఏర్పాటు చేసి ముందుకు పోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ 63 బాధితుల సంఘం గుడిపేట్ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు కందుల రమేష్, బొడ్డు మల్లేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఒడ్డె బాలరాజు, బేర పోచయ్య, లగిశెట్టి రాజయ్య, దొమ్మటి సత్తయ్య, మల్క నగేష్, రాజేష్, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, బింగి వెంకటేష్, చారి, సురేష్, బోడ కుంటి మల్లేష్, మల్క బాపు, తిప్పని మల్లేష్, వినోద్‌లు పాల్గొన్నారు.




## కూరగాయల మార్కెట్‌లో భారీ వాహనాల పార్కింగ్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని గాంధీపార్కులో గల కూరగాయాల మార్కెట్‌లో భారీ వాహనాలను ప్రతీరోజు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ప్రతీరోజు కూరగాయల కోసం మార్కెట్‌కు వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా భారీ వాహనాలను ఈ ప్రాంతంలో నిలపడంతో వచ్చిపోయే వాహదారులకు ప్రమాధాలు సంభవిస్తున్నాయి. ఈ ప్రాంతంలో భారీ వాహనాలను పార్కింగ్ చేయడంతో ఒకవైపు నుంచి వచ్చే వాహనాలకు, మరోవైపు నుంచి వచ్చే వాహనాలు కనబడకపోవడంతో వాహనాలు ఢీకొన్న సంఘటనలు కూడా ఏర్పడ్డాయి. నిర్మల్ చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కూరగాయలను ఇక్కడి ప్రాంతానికి ప్రతీనిత్యం తీసుకువస్తుంటారు. అయితే ఈ ప్రాంతం నుంచే ఇంద్రనగర్, కలెక్టరేట్, బస్‌డిపోకు వెళ్లే మార్గాలు ఉన్నాయి. అలాగే కూరగాయల మార్కెట్ నుంచి పాఠశాలల బస్సులు కూడా వెళ్తుంటాయి. కూరగాయల మార్కెట్‌లో వాహనాలను పార్కింగ్ చేయడంతో తరచూ ప్రమాదాలు ఏర్పడి పలువురు ఆసుపత్రుల పాలవుతున్నారు. అధికారులు స్పందించి కూరగాయాల మార్కెట్‌లో భారీ వాహనాల పార్కింగ్‌ను నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బీజేపీ స్వశక్తి కరుణ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో సోమవారం రోజు లక్ష్మణచాంద మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు హాజరై మాట్లాడారు. పార్టీకి సంబంధించినటువంటివి ఈనెల 6వ తేది నుంచి 14వ తేది వరకు జరిగే కార్యక్రమాల్లో ప్రతీ ఒక్క కార్యకర్త ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం గ్రామస్థాయిలో పర్యటనచేసి బూత్ స్వశక్తి కరుణ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, మండల ఇంచార్జి జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## పట్ట పగలే విద్యుత్ వెలుగులు

కుభీర్, ప్రభాతవార్త :



కుభీర్ మండలంలోని రంజనీ గ్రామం, రంజనీ తాండ, జామగాం, పలు గ్రామాలలో పట్టపగలే విధిదీపాలు వెలుగుతూ ఉంటున్నాయి. ఈ సమాచారం కోసం విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేయగా ఊరివాళ్లే విద్యుత్ దీపాలు వేయడం, వారే తీయడం అన్న సమాచారాన్ని తెలుపుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు సామాన్య ప్రజల నుంచి నెలకు వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. విద్యుత్‌శాఖ అధికారుల పనితీరుకు అద్దం పడుతుందంటున్నారు. పలు గ్రామాలలో వీధి దీపాలు పట్టపగలే వీధిని వెలుగునిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యుత్‌శాఖ అధికారులు దృష్టి సారించాలని పలువురు పేర్కొంటున్నారు.

# సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్**

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*

సామాన్య ప్రజలకు పోలీసులు ఎళ్లవేళలా అండగా ఉండాలని జిల్లా ఎస్పీ సి. హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజాఫిర్యాల విభాగం నిర్వహించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు



అందించి పోలీసుల గౌరవం మరింత పెంచాలని ఎస్పీ పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రజలతో పోలీసులు స్నేహ భావంగా మెసులుకోవాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. పోలీ సుల సమాయం కావాల నుకున్న వారు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసుకో వాలని పేర్కొన్నారు. అనుమా నస్పద వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని, లేదా జిల్లా వాట్సప్ నెంబర్ 8712659599కు సమాచారం అందించాలని కోరారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారం కొరకు సంబంధిత శాఖల సమన్వ యంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొరకడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఆర్‌డిఓ రాజేశ్వర్‌తోకలిసి ఆర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీరకించారు. ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని బెస్తవాడకు చెందిన సోకె పోశెట్టి నిరుపేద అయిన తనకు ప్రభుత్వం అందిస్తున్న రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం పార్సి గ్రామానికి చెందిన ఆసంపెల్లి కవి, గోగుర్ల మీరాబాయి, కౌటాల మండలం ముత్తంపేట గ్రామానికి చెందిన నేరెళ్ల లలిత, రాముల బాయక్క, ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కాంపల్లి జ్యోతి తాము కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నామని, తనకు సొంత స్థలం ఉందని ఇంటి నిర్మాణం కొరకు ఆర్థిక సాయం చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలోని సాలెగూడ గ్రామానికి చెందిన పవర్ భారత్ తనకు గ్రామ శివారులో భూమి



ఉందని, సర్వే ల్యాండ్ అధికారులు సర్వే చేసిన సమయంలో నాకు వేరే సర్వే నెంబర్లు భూమి ఉన్నట్లుగా చూపుతున్నారని, విలేజ్ మ్యాప్,టిప్పన్ నందు సవరించి నాకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన దుర్గం రాజయ్య తమ గ్రామంలో ఒకటవ వార్డు మామిడి వాడ కానలీలో మురుగునీటి నాలాను వ్యవసాయం కోసం సాగు చేసుకుని మంచినీటి కాలువలోనికి కలుపుటకు ప్రయత్నాలు చేస్తున్నారని దీని వలన పంట పొలాలు నాశం అయ్యే అవకాశం ఉందని, ఈ చెరువు కింద దాదాపు 100 ఎకరాల వ్యవసాయ భూములు ఉండడంతో సుమారు 50 కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాయని , ఈ విషయమై విచారించి న్యాయం చేయాలని కోరుతు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతీ దరఖాస్తులు క్షుణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా చర్యలు

**.. జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఈనెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాణ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనం సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14న



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అసెంబ్లీ నియోజకవర్గం నుండి 300 మంది చొప్పున జిల్లాలోని 2 నియోజకవర్గాల నుండి 600 మంది అధికారిని నియమించి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అందుబాటులో ఉండేలా జిల్లా స్థాయి అధికారిని నియమించి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయడంతోపాటు ప్రతీ బస్సులో ఒక ప్రభుత్వ ఉద్యోగి,ఒక పోలీసు అధికారి ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 13వ తేది రాత్రి వరకు ప్రతీ మండల కేంద్రానికి బస్సు చేసుకోవాలని, 14వ తేదీ ఉదయమే బయలుదేరే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కార్యక్రమం అనంతరం తిరిగి జిల్లాకు చేరుకునేవరకు పర్యవేక్షించాలని తెలిపారు.

## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

**-ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు**

*ఉట్నూర్, ప్రభాతవార్త:*

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్ అన్నారు. సోమవారం ఉట్నూరర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. పింఛన్లు, రెండు పడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలంటూ దరఖాస్తులు సమర్పించారు. సమస్యల



పరిష్కారానికి సంబంధితశాఖల అధికారులు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఓఎస్టీ కిష్టయ్య, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఏఓ రాంబాబు, జేడీఎం నాగభూషణ్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## ప్రజాఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ మండలాల నుంచి వచ్చిన ఆర్జీదారుని సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 31 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లా అధికారులు అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని, కేటాయించిన మండలాల్లో అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేయాలని, హాస్టల్స్, అంగన్‌వాడీ స్కూల్స్‌ను ప్రతీరోజు పరిశీలించి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని చూడాలని, అలాగే అధికారులు పిల్లలతో కలిసి భోజనం చేయాలని సూచించారు.

## గృహలక్ష్మి పథకం దరఖాస్తు విధి విధానాలను తెలియజేస్తాం

*ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

సొంత నివాస సస్థల ఉండి ఇల్లు నిర్మించుకోవడానికి అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం అంఇస్తున్న గృహలక్ష్మి పథకం విధి విధానాలను తెలియజేస్తామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకనటలో తెలిపారు. గృహలక్ష్మి పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం నుండి అందవలసిన విధి విధానాలు, ఉత్తర్వులు వచ్చిన వెంటనే తెలియజేస్తామని,అప్పటి వరకు గృహలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకోరాదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## బీసీ సంఘం నూతన కార్యవర్గాన్ని సన్మానించిన బలరాం జాదవ్

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



మండలంలోని బీసీ సంఘం నూతన కార్యవర్గ సన్మాన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ హాజరయ్యారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా మేకల రవికాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం. వెంకన్న, మండల నాయకులు సాంబశివ్, శశికాంత్, శ్రీనివాస్, వెంకటి, జక్కుల రవీందర్, లచ్చన్న, సురేష్, వెంకన్న, 20 గ్రామాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు. బలరాం మాట్లాడుతూ బీసీల ఐక్యత చాటడానికి నూతన కార్యవర్గ ఏర్పాటు చేసుకోవడం చాలా అభినందనీయమని, బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం కార్యవర్గ సభ్యులందరికీ నా సహాయ సహకారాలు ఏళ్ల వేళల ఉంటాయని, మీరు అందరూ గ్రామ స్థాయి నుంచి బీసీ సామాజిక కులాల సంక్షేమ దిశగా అడుగులు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి దేవన్న, బీజేవైఎం మండల అధ్యక్షులు కిరణ్,రవి, గజానంద్, బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## లావాదేవీలపై కళాజాత ప్రదర్శన



**బోథ్, ప్రభాతవార్త:**
రైతులు సహకార బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను చెల్లించి వడ్డీ రాయితీలు పొందాలని ఏడీసీసీ బ్యాంక్ అధికారి రాజేందర్ అన్నారు. నాబార్డు వారి సౌజన్యంతో కళాజాత బృందం ద్వారా బోథ్ ఏడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు సోమవారం బోథ్ వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా రైతులకు రుణాలు, డిపాజిట్ పథకాలు, ఇన్సూరెన్స్ పథకాలు, సైబర్ నేరాల గురించి ఆట, పాటలతో ఇంద్రజాల ప్రదర్శన ద్వారా కళాకారులు వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారి రాజేందర్, సొసైటీ సీఈఓ నాగభూషన్, గోలి స్వామి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**జైనథ్, ప్రభాతవార్త:**
యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై పెర్సిస్ బిట్ల అన్నారు. మండలంలోని కాప్రీ గ్రామంలో జైనథ్ ఎస్సై పెర్సిస్ బిట్ల, ఏఎస్సై గంగారెడ్డి ఆధ్వర్యంలో కాప్రీ గ్రామంలో చెడు వ్యసనాలపై, సైబర్ క్రైమ్‌పై, అదే విధంగా రోడ్డు, తదితర వాటిపై ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఎల్టీ రమీల వెంకటరెడ్డి, వీఓఏ రామన్న, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రమేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా బీఎస్పీ జిల్లా సెక్రెటరీ జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
బీఎస్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తెర్ల లక్ష్మణ్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన బహుజన నాయకులు డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తెర్ల లక్ష్మణ్‌యాదవ్ జన్మదిన వేడుకలను జిల్లా పార్టీ నాయకులు, మండల నాయకులు, స్నేహితులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గడుగు మహేందర్, జంగు బాపు, రమేశ్, సృజన్ పాటేల్, అరవింద్, లక్ష్మణ్‌రాజ్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ వనజరెడ్డిని కలిసిన లచ్చంపూర్ సర్పంచ్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
మండలానికి విచ్చేసిన నూతన తహసీల్దార్ వనజారెడ్డిని సోమవారం లచ్చంపూర్ గ్రామ సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. మండలానికి మంచి సేవలు అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని వనజారెడ్డిని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్‌తో ఎస్ మనోహర్, ప్రేమల, మల్లపెల్లి సురేందర్, నారాయణ, సంతోష్ పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ మంజూరు చేయండి

- జరుగుతున్న ఆస్తి నష్టాన్ని ఆపండి



**బోథ్, ప్రభాతవార్త:**
మండలంలోని కుచ్లాపూర్ గ్రామానికి చెందిన సిరం బుమవ్వ ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. ఈవిషయమై తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆమెను పరామర్శించారు. అనంతరం నిత్యావసర సరుకులు కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా బలరాం మాట్లాడుతూ బోథ్ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ లేక పోవడం వల్ల ప్రతి సంవత్సరం జరిగేటటువంటి అగ్ని ప్రమాదాలు ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని, గత తొమ్మిది సంవత్సరాల నుంచి మండలంలో ప్రజానీకం ఎమ్మెల్యేతో ఎంత మొర పెట్టుకున్నా ఫైర్ స్టేషన్ మాత్రం మంజూరు చేయలేకపోవడం వల్ల తీవ్ర ఆస్తి నష్టం జరుగుతుందని, ఇప్పటికైనా ఫైర్ స్టేషన్‌ను మంజూరు చేయించి ఇలాంటి నష్టాలను జరగకుండా కాపాడాలని ప్రజల తరపున డిమాండ్ చేశారు.

## ఫైలేరియా రహిత సమాజానికి కృషి



**వీర్నపల్లి, ప్రభాతవార్తః**
ఫైలేరియా రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని హెల్త్ సూపర్‌వైసర్ రషీద్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం రక్త పరీక్షలు చేశారు. ఇంటి పరిసరాల్లో మురుగు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఏడు సంవత్సరాల లోపు బాలబాలికలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సేవియాలాల్, లాబ్ టెక్నిషియన్‌లు వెంకటేష్, సతీష్, ఏఎన్‌ఎంలు సుజాత, సరోజన, ఆశా కార్యకర్తలు సువర్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీతో తగ్గిన వలసలు



**వీర్నపల్లి, ప్రభాతవార్తః**
ఉపాధిహామీ పనులతో వలసలు తగ్గాయని జడ్పీటీసీ గుగులోతు కళావతి, ఎంపీటీసీ అరుణ్‌కుమార్ అన్నారు. వీర్నపల్లి మండలం బావుసింగ్‌నాయక్‌తండా, బాబాయిచెరువుతండా, రంగంపేట, మద్దిమల్లలో సోమవారం ఉపాధిహామీ పనులు ప్రారంభించారు. ప్రతి కుటుంబం వంద రోజులు పూర్తి చేసుకోవాలని కోరారు. పల్లెల అభివృద్ధికి ఈజీఎస్ ఎంతగానో కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మి, సుజాత, లింగం, కనుకవ్వ, టీఏలు నాగరాజు, అనిత, ఫీల్డ్ అసిస్టెంటు రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలి

- సెక్టోరియల్ అధికారి కంటే నర్సయ్య



**జైనథ్, ప్రభాతవార్త:**
మండలంలోని కాన్పమేడిగూడ రోడ్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మరో సెక్టోరియల్ అధికారి సుజాత్ ఖాన్‌తో కలిసి చదువుతో పాటు, ఎండలు ముదురుతున్న దృష్ట్యా విద్యార్థులకు తగు విలువైన సూచనలు చేశారు. సెక్టోరియల్ అధికారి కంటే నర్సయ్య మాట్లాడుతూ చదువును ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. పెద్దలను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎస్ కార్యక్రమం సంతృప్తిగా కొనసాగుతున్నదని అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిక్టే, కొనిగెల నారాయణ, ఉపాధ్యాయులు సంతోష్, దేవిదాస్, కృష్ణమూర్తి, పవన్, ఉపాధ్యాయురాలు జ్యోతి పాల్గొన్నారు.

## ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



మహారాష్ట్ర యావత్మల్ జిల్లా తాలుకా యావత్‌మాల్ గ్రామంలో గణేష్పూర్ గెడం వారి ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో బీఆర్ఎస్ నా జాతీయ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉట్నూర్ మండల ఎంపీపీ జైవంత్ రావు నూతన జంటకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఘన్పూర్ సర్పంచ్ పంద్రలత, గెడం రాజు, జగ్నక అంబదాస్, మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలి



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఈనెల 14వ తేదీన భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ సోమవారం ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామానికి చెందిన యువతీకి అంబేద్కర్ జయంతి నిర్వహణనికి తన వంతుగా అయితే వేల రూపాయలను పూర్ణ యువసేన సభ్యుల ద్వారా యువ నాయకులు, నియోజక వర్గ ఆశాజ్యోతి బాధవత్ పూర్ణచందర్ నాయక్ అందించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు బాబా టైగర్ చవాన్, స్వామి, లక్ష్మణ్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

**-ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**
**-బుద్ధి పెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరిక**

హాజీపూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ అభివృద్ధి పనులు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు టిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. సోమవారం హాజీపూర్ మండలం బుద్దిపల్లి గ్రామానికి చెందిన 21 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ అన్న మధుసూదన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దివాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించి వారికి టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పారు. గూడెం లిఫ్ట్ నుంచి సకాలంలో నీరు అందుతున్నాయి అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎల్లంపల్లి ప్రాజెక్టు, గూడెం లిఫ్ట్ మంజూరు అయినయని తెలిపారు. రాష్ట్రంతో కేసిఆర్ నియోజకవర్గంలో దివాకర్ రావు తప్పా ఎవరూ ఉండరని, ఎవరూ ఎన్ని కుట్రలు పన్నినా ఎం జరగదన్నారు. కొందరు నాయకులు వస్తారు పోతారని వారిని ఎవరు నమ్మరని అన్నారు. నియోజకవర్గ ప్రజలే తన బలం, బలగం అనీ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెసన పార్టీ నాయకుడు హైదరాబాద్‌లో 60ఎకరాలు కబ్జా. పలు బ్యాంకులో 500కోట్లు, కొంత మందికి అప్పులు తీర్చలేని వ్యక్తి రేపు ఎమ్మెల్యే ఎం చేస్తాడు అని ప్రశ్నించాడు. బిజెపి కాంగ్రెస్ నాయకులు నెలకు నాలుగు రోజులు స్థానికంగా ఉండి మిగతా రోజుల్లో హైదరాబాద్‌కి పరిమితి అమ్ముతున్నారని అన్నారు. టిఆర్ఎస్‌లో అందరూ క్రమశిక్షణ ఉండాలని అన్నారు. పార్టీలో ఉండే ఎవరు కూడా తప్పక మాట్లాడకూడదు అన్నారు. పార్టీ టికెట్ ఇస్తే కట్టుబడి ఉండాలని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి రవి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పుస్కూరి శ్రీనివాస్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి వెంకటేశ్వర్ రావు, వైస్ చైర్మన్ ఒడ్డె శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఇండ్ల పట్టాల మొదటి విడత పంపిణీ కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త





బెల్లంపల్లి పట్టణం పద్మశాలి భవన్‌లో సోమవారం రోజున బెల్లంపల్లి పట్టణ ప్రజల చిరకాల కోరిక శాశ్వత సింగరేణి ఇండ్ల పట్టాల మొదటి విడత పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరై లబ్దిదారులకు శాశ్వత ఇండ్ల పట్టాలు అందజేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్,మంచిర్యాల జెడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, బెల్లంపలిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, డి.సి.సి.బి చైర్మన్ భోజారెడ్డి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బెల్లంపల్లి ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప వారి ఇబ్బందులను ఇవ్వరూ పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి బెల్లంపల్లి ఎమ్మెల్యేగా దుర్గం చిన్నయ్య ఎన్నికైన తర్వాతనే బెల్లంపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అత్యద్భుతంగా అభివృద్ది చెందిందని, సింగరేణి ఇండ్ల పట్టాల మంజూరు వెనుక కూడా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కృషి ఎంతగానో ఉన్నదని, వారు ఈ సింగరేణి ఇండ్ల పట్టాల మంజూరు ఆవశ్య కతను పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించ డమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు అనేక సార్లు వ్యక్తిగతంగా కలిసి వివరించారని, వారి నిరంతర కృషి ఫలితం గానే ఈరోజు ఈ ఇండ్ల పట్టాల మంజూరు కార్య క్రమం విజయవంతం అయినయందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని పేదప్రజల కోసం పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మనమందరం గుర్తించాలని, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల కోసం అనుక్షణం పరితపించే ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను నియోజకవర్గ ప్రజందరూ ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో కూడా బెల్లంపల్లి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంగరేణి ఇండ్ల పట్టాలకై దరఖాస్తు గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినందున బెల్లంపల్లి ప్రజలెవరు బిజేపి, కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను విని మోసపోకుండా అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి శాశ్వత ఇండ్ల పట్టాలు మంజూరు చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రవీణ్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ శ్వేత-శ్రీధర్, వైస్ చైర్మన్ సుదర్శన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్డీఓ శ్యామ లదేవి, ఎమ్మార్వో కుమారస్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు

# బీటీ రోడ్డు నిర్మాణం

**-ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్**

ఉట్నూర్, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణాలు చేపట్టిందని ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ అన్నారు. కానీ కొన్ని తండాలకు గోండు గూడాలకు ఫారెస్ట్ అనుమతుల పేరుతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంటుందని అని ఎమ్మెల్యే అన్నారు. కానీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం మానుకోవాలని హెచ్చరించారు. ఆదివారం ఉట్నూర్ మండలంలోని శంకర్‌నాయక్ తండా, గ్రామానికి, నిలగొంది గ్రామాల బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ మండలం ఎంపీపీ పంద్రా జైవంతరావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రేపు సీజ్‌చేసిన వాహనాలకు

# బహిరంగ వేళం

**- జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో సీజ్‌చేసిన వాహనాలకు రేపు బుధవారం రోజున సాయుధ ధళా కార్యాలయంలో బహిరంగ వేళం నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో మొత్తం 41 వాహనఆలు సాయుధ దళా కార్యాలయంలో ఉంచామన్నారు. పట్టుబడిన వాహనాల కోసం 6 నెలల నుంచి ఎవరూ కూడా రాకపోవడంతో నిర్మల్ సాయుధ దళా కార్యాలయంలో బహిరంగ వేళం వేస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఎంటి విభాగం 8519993462 మొబైల్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఆసక్తిగల వారు ఈ వేళంలో పాల్గొనాలని, వేళంలో పాల్గొనేవారు గుర్తింపు కార్డుతో హాజరుకావాలని ఎస్పీ తెలిపారు.

# రేపు అథ్లెటిక్స్ పోటీలు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

తెలంగాణ అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో రేపు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 21వ రాష్ట్ర ఫెడరేషన్ కప్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కిడిక్ సంఘం అధ్యక్షుడు పద్మనాభం గౌడ్ తెలిపారు. బాల బాలికలకు రన్నింగ్, జంపింగ్ పోటీలు ఉంటాయని, ఆసక్తి గలవారు రేపు ఉదయం 10 గంటల లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకోవాలని సూచించారు. పోటీలు నిర్వహించిన అనంతరం ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

**- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండలంలోని కుచులాపూర్ గ్రామంలో సోమవారం రూ.10లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం గ్రామంలోని అడెల్లి పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ సభ్యత్వం ఉన్నన్నాళ్లు అభివృద్ధికి ఎటువంటి లోటుపాట్లు ఉండవని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తూ బంగారు తెలంగాణ వైప అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మోహితి ప్రభ దేవరావు, కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, నాయకులు జీవన్‌రెడ్డి, ప్రకాష్, రాజేశ్వర్, పొచ్చన్న, గజానంద్, మహేశ్, లక్ష్మణ్, రాంకిషన్, రాంబాయి, పల్లవి, ప్రమోద్, సత్యనారాయణ , శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

తాంసి, ప్రభాతవార్త:



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన మైనార్టీ యువకులు, నాయకులు దాదాపు 50 మంది బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా బోథ్ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడమే పరమావదిగా కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని సాధించుకొని నేడు దేశ వ్యాప్తంగా భారత రాష్ట్ర సమితిగా వెలుగొంది సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతూ నేడు బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ సదానంద్, ఉప సర్పంచ్ రాజ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ నారాయణ, ఎఎంసీ డైరెక్టర్ మహేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు లతీఫ్‌తో పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం భూమిపూజ

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని వితోలి గ్రామంలో సుమారు 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాంరెడ్డి, సర్పంచ్ సత్తయ్యగౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మి సాయినాథ్, విడిసి అధ్యక్షులు తులసీరామ్, వార్డు సభ్యులు, మండల సర్పంచ్‌లు, నాయకులు వంశీ, విజేష్, నాగేష్, చరణ్, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.